క్లుప్తంగా

వికలాంగుల సంక్షేమానికి కృషి



బస్‌పాస్‌లను పంపిణీ చేస్తున్న కందూరి ఐలయ్య

కొండపాక(గజ్వేల్): వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య పేర్కొన్నారు. కుకునూరుపల్లి మండలంలోని లకుడారంలో 10 మందికి రాయితీ బస్ పాస్‌లను సర్పంచ్ కనకవ్వతో కలసి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ గ్రామాల్లో తిరిగేందుకు త్రీ వీలర్ వాహనాలను అందిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తే టికెట్ ధరలో 50 శాతం సబ్సిడీ సదుపాయం కల్పించిందన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



జగదేవ్‌పూర్: సర్పంచ్‌కు విరాళం అందజేస్తున్న అంజిరెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయానికి బుధవారం డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి రూ.50వేలను సర్పంచ్ కొరివి కృష్ణస్వామి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల రాజుకు అందజేశారు. ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, కొట్టాల యాదగిరి, మండలాధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

అనాథలైన అక్కాచెల్లెలకు అండగా ఉంటాం



ఆర్థిక సాయం అందజేసిన ప్రశాంత్

కొండపాక(గజ్వేల్): తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన అక్కాచెల్లెల్లకు అండగా ఉంటామని జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ అన్నారు. బుధవారం వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపాకకు చెందిన ఈరబోయిన లక్ష్మి కూలీ పనుల కోసం వెళుతూ రాజీవ్ రహదారిపై ప్రమాదంలో మృతి చెందిందని చెప్పారు. దీంతో ప్రశాంత్ అనాథలైన మౌనిక, పూజలను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

తొగుట(దుబ్బాక): భవన నిర్మాణ రంగాల కార్మికులు ఆరోగ్యంపై తగుజాగ్రత్తలు తీసుకోవాలని ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాగాల రాజిరెడ్డి సూచించారు. ఘనపురంలో సీఎస్‌సీ సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు కుంచం స్వామి, ఉపాధ్యక్షుడు బాల్‌రాజు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి



అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి

దుబ్బాకటౌన్: తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ చెత్త వాహనంలో వేయాలని దుబ్బాక మున్సిపాల్టీ పరిధిలోని చెల్లాపూర్ 3వ వార్డు కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి అన్నారు. బుధవారం 3వ వార్డులో తడి, పొడి చెత్తపై మహిళలకు అవగాహన కల్పించారు.

కంటి వైద్య శిబిరాలతో సమస్య గుర్తింపు



ఆపరేషన్ చేయించిన రాంరెడ్డి

దుబ్బాకరూరల్: కంటి వైద్య శిబిరాలతో సమస్యను గుర్తించొచ్చని ఎంపీటీసీ రాంరెడ్డి పేర్కొన్నారు. కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన ముత్యాల ఎల్లయ్య, పెంటయ్య, ఎల్లవ్వ, రాజవ్వ, మల్లవ్వలు కంటి సమస్యతో బాధపడుతున్నారనే విషయం తెలుకొని ఎంపీటీసీ రాంరెడ్డి వారిని హైదరాబాద్ ఎల్‌వి ప్రసాద్ ఆస్పత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎల్‌వి ప్రసాద్ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేడుకలు ఘనంగా నిర్వహించాలి



మిరుదొడ్డి: మాట్లాడుతున్న ఎంపీపీ సాయిలు



హుస్నాబాద్: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత

మిరుదొడ్డి(దుబ్బాక): దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ గజ్జెల సాయిలు కోరారు. మిరుదొడ్డిలో ఉత్సవాల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, అధికారులతో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ రాజిరెడ్డి, ఎంఈఓ జోగు ప్రభుదాసు, వ్యవసాయ అధికారి మల్లేశం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్: మున్సిపల్ పాలకవర్గ అత్యవసర సమావేశం సందర్భంగా చైర్ పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద సెంట్రల్ లైటింగ్, విద్యుత్ స్తంభాలు, డిజిటల్ లైటింగ్ ఏర్పాటు, ఫ్లెక్సీలు కట్టుటకు ఆమోదిస్తూ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించారన్నారు. కౌన్సిలర్లు కొంకట నళినిదేవి, బోజు రమాదేవి, కోమటి స్వర్ణలత, పెరుక భాగ్యరెడ్డి, వేణుయాదవ్, గోవిందు రవి, దొడ్డి శ్రీనివాస్, గూళ్ల రాజు, బొల్లి కల్పన, సరోజ, రత్నమాల, హరీశ్, వాల సుప్రజ, కో ఆప్షన్ సభ్యుడు అయూబ్, ఇంచార్జి కమిషనర్ సాయిప్రణదిత్ పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): దశాబ్ది ఉత్సవాలను పండుగలా జరుపుకుందామని ఎంపీపీ మాలోతు లక్ష్మి అన్నారు. రైతు వేదికలో సమీక్షా సమావేశంలో మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యురాలు భూక్యా మంగ, ఎంపీడీఓ కొప్పుల సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ సంజీవ్‌కుమార్, ఎంపీఓ కవికుమార్, ఎంపీటీసీలు పెసరు సాంబరాజు, లింగాల శ్రీనివాస్, భైరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): రాష్ట్ర అవతరణ సంబరాలు అంబరాన్నంటే విధంగా జరుపుకోవాలని రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ మేక సంతోష్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి రాధిక, తహసీల్దార్‌లు భూపతి, గోపాల్, ఏఓ రామకృష్ణ, ఎంపీఓ ఖాజామోహినుద్దీన్, ఎంఈవో నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్: ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ కొత్త పుష్పలత అన్నారు. ఎంపీడీఓ భాస్కరశర్మ, పీఏసీఎస్ చైర్మన్ కై లాష్, ఏఎంసీ ఛైర్‌పర్సన్ జ్యోతి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అస్క రవి, ఎంపీఓ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. ఎంపీడీఏ కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజనితిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

దుబ్బాక: ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్ తెలిపారు. ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. దౌల్తాబాద్ మండలంలో ఎంపీపీ సంధ్య అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు.

సిద్దిపేటజోన్: దశాబ్ది ఉత్సవాల విజయవంతంలో భాగస్వామ్యం కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్స్ పిలుపునిచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, కమిషనర్ సంపత్, కౌన్సిలర్లు రవి, వినోద్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

తొగుట(దుబ్బాక): ఉత్సవాలను నిర్వహించాలని ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి, సర్పంచ్ కొండల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొమురయ్య పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): ఎంపీపీ కీర్తన, చేర్యాల పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూప రాణి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలను నిర్వహించారు. కొమురవెల్లి ఎంపీడీఓ అనురాధ, గౌరయపల్లి సర్పంచ్ కృష్ణారెడ్డి, రసులాబాద్ సర్పంచ్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: రాష్ట్ర ఆవతరణ ఉత్సవాలను దుబ్బాక మున్సిపాల్టిలో ఘనంగా జరుపుకుందామని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ గణేష్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆస యాదగిరి, కూరపాటి బంగారయ్య, దుబ్బాక బాలకృష్ణ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాకటౌన్: మాట్లాడుతున్న వనిత, గణేశ్‌రెడ్డి



దుబ్బాక మాట్లాడుతున్న ఎంపీపీ పుష్పలత



కొమురవెల్లి: మాట్లాడుతున్న స్వరూప రాణి

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు



జగదేవ్‌పూర్: రామునిబండ ఆలయంలో పూజలు చేస్తున్న ప్రతాప్‌రెడ్డి



అమ్మవారి సన్నిధిలో భక్తజనం

జగదేవ్‌పూర్(గజ్వేల్): రామునిబండ ఆలయంలో పున ప్రతిష్ఠలో భాగంగా బుధవారం శ్రీ కోదండరామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభం ఏర్పాటు వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణం నిర్వహించారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డిలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రామునిబండ ఆలయానికి ఏళ్ల చరిత్ర ఉందని, భక్తుల మదిలో కొంగుబంగారంగా వెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమార్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, ఎంపీటీసీ కావ్యదర్గయ్య, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, సర్పంచ్‌లు నరేశ్, రజితరమేశ్, సత్యనారాయణ, కనకయ్య, ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు రవీందర్‌రెడ్డి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో

వర్గల్(గజ్వేల్): శాకారంలోని పెద్దమ్మ ఆలయంలో ప్రతిష్ఠోత్సవాలు ఘనంగా జరిగాయి. బుధవారం అర్చక, బ్రాహ్మణోత్తముల వేద మంత్రోచ్చరణల మధ్య అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ శాస్త్రోక్తంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు వేలూరి కృష్ణారెడ్డి శాకారం ఆలయాన్ని కుటుంబసమేతంగా సందర్శించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి రూ.1.51లక్షల విరాళం అందజేశారు.

కంతమహేశ్వరస్వామి

హుస్నాబాద్‌రూరల్: పందిల్ల రేణుకాఎల్లమ్మ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కంతమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మ జాతరలో భాగంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తోడేటి రమేశ్ పెర్కొన్నారు.

వృద్ధుడికి బియ్యం..

సాక్షి ఎఫెక్ట్..

అక్కన్నపేట(హుస్నాబాద్): ఈ నెల 29వ తేదీన 'రేషన్ ఇప్పియ్యండి సారూ' అనే శీర్షికన సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా బుధవారం తహసీల్దార్ సంజీవ్‌కుమార్ సాక్షితో మాట్లాడారు. మండలంలోని అంతక్కపేట గ్రామానికి చెందిన కాశబోయిన పాపయ్య అనే వృద్ధుడికి ఈ నెల నుంచి రేషన్ బియ్యం ఇస్తామన్నారు. ఇందుకు గాను వీఆర్ఏ ఫోన్ లింక్ చేయించామని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



మార్నింగ్‌వాక్ ప్రచారంలో సత్యనారాయణ

బెజ్జంకి(సిద్దిపేట): కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమౌతుందని కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మనకొండూర్ ఇంచార్జ్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని కల్లెపల్లి గ్రామంలో బుధవారం ఆయన మార్నింగ్ వాక్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ గ్రామస్తులతో మాట్లాడారు. ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, శ్రావణ్, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, డీవీరావు, రాజేందర్, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేట్ ఏర్పాటు చేయాలని వినతి



రైల్వే అధికారికి వినతి పత్రం అందిస్తున్న రైతులు

కొండపాక(గజ్వేల్): రైల్వే గేట్ ఏర్పాటు చేయా లని రైల్వేశాఖ అధికారికి బుధవారం రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడకండ్ల నుంచి కుకునూరుపల్లి లక్ష్మి చెర్వు కట్టపై రైల్వే లైన్ పనులు జరిగాయన్నారు. చెరువు కట్ట అవతలి వైపున సుమారు 100మంది వరకూ రైతులు వ్యవసాయ పనులకోసం రాకపోకలు చేస్తుంటారు. ప్రమాదాల నివారణకు గేటు ఏర్పాటు చేయాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కొంతం రాజు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత



సెల్‌ఫోన్‌ను బాధితుడికి అందజేస్తున్న సీఐ రవికుమార్, ఎస్ఐ భాస్కర్

సిద్దిపేటకమాన్: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సిద్దిపేట టూటౌన్ సీఐ రవికుమార్ సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి బాధితుడికి బుధవారం అందజేశారు. సిద్దిపేట టూటౌన్ సీఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం..కోహెడ మండలం పెద్ద సముద్రాల గ్రామానికి చెందిన మహేందర్ నాలుగు రోజుల నర్సాపూర్ ఎక్స్ రోడ్డులో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో అతడు సిద్దిపేట టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఐ రవికుమార్, సిబ్బంది సీఈఐఆర్‌తో గుర్తించి రికవరీ అనంతరం బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భాస్కర్, కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులు సహకరించడం కష్టమే..



నర్సాపూర్ రూరల్: దశాబ్ది ఉత్సవాలకు రైతులు సహకరించడం కష్టమేనని మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు అధికారులతో మొర పెట్టుకున్నారు. బుధవారం నర్సాపూర్ ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ జ్యోతి సురేశ్‌నాయక్ అధ్యక్షతన ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద చింతకుంట, రాజేంద్రపూర్, తుల్జారంపేట్ సర్పంచ్‌లతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం, లారీలు రాక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారుల ఎదుట మొరపెట్టుకున్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే తరలించేందుకు చర్యలు తీసుకొని దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించాలని కోరారు. ఎంపీపీ జ్యోతి సురేష్‌నాయక్, ఎంపీడీఓ మార్టిన్ లూథర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం



మాట్లాడుతున్న ఎస్ఐ సంపత్‌కుమార్

వర్గల్(గజ్వేల్): మల్లారెడ్డిపల్లిలో పౌరహక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్, ఏఎస్ఐ రుక్మిణి, ఆర్ఐ నాగరాజు, ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కులవివక్ష పాటిస్తే కేసులు

నంగునూరు(సిద్దిపేట): కులవివక్ష పాటించినా, కులం పేరుతో దూషించినా చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని రాజగోపాల్‌పేట ఎస్ఐ రాజుగౌడ్ తెలిపారు. బుధవారం అంక్షాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాజ్యాంగం హక్కులను ఉపయోగించుకుంటూ అందరూ కలిసి మెలసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ లింగం, పంచాయతి కార్యదర్శి మల్లికార్జున్ పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ శిక్షణ శిబిరం

కొల్చారం(నర్సాపూర్): వేసవికాలం సెలవుల్లో క్రీడల్లో విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు సిన వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడలో శిక్షణ శిబిరాన్ని నెలరోజుల పాటు కొనసాగించారు. మరోవైపు కరాటేలో సైతం విద్యార్థులు శిక్షణ పొందారు. దాదాపు 60 మంది విద్యార్థులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని పాఠశాల పీడీ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు త్వరలోనే జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రశంస పత్రం అందజేస్తారని తెలిపారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్, కొత్తపల్లి, హవేలీ పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా జిల్లా స్వర్ణకార సంఘం ఎన్నికలు

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని కాళికాదేవి ఆలయంలో జిల్లా స్వర్ణకార సంఘం ఎన్నికలు బుధవారం ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికలకు నామినేషన్ బుధవారం సాయంత్రం 4 గం.లకు చివరిరోజు కావడంతో అధ్యక్ష, కార్యదర్శుల పదవులకు కేవలం ఒక్కొక్క నామినేషన్ రావడంతో ఎన్నిక ఏకగ్రీవంగా మారింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన పూన రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రామయంపేటకు చెందిన సుంకోజు దామోదరు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రవిందర్ మాట్లాడుతూ... జిల్లాలోని స్వర్ణకారులు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సంఘం అభ్యున్నతికి పాల్పడతానని అన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యకుడు నూతన అధ్యక్ష, కార్యదర్శులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా సాయిసిరి వ్యవహరించగా, ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వింజమూరి రాఘవాచారి, చేపూరి వెంకట స్వామి విచ్చేయగా పట్టణ అధ్యక్షుడు రమేశ్, కార్యదర్శి కృష్ణ, లక్ష్మీకాంతం చారి, బ్రహ్మచారి, ఉపేందర్ చారి, స్వర్ణకార సంఘం డెలిగేట్ సభ్యులు పాల్గొన్నారు.

శంభులింగేశ్వరాలయంలో ప్రతిష్ఠోత్సవం సంపూర్ణం

వర్గల్(గజ్వేల్): వర్గల్ శంభులింగేశ్వరాలయంలో మూడురోజులు ఆధ్యాత్మిక అనుభూతులు పంచిన విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు సంపూర్ణమయ్యాయి. బుధవారం మహాదేవుని సన్నిధానంలో గణపతి, అన్నపూర్ణాదేవి, వీరభద్ర, నంది, నవగ్రహ, నాగదేవత మూర్తులు కొలువుదీరారు. బిచ్కుంద శ్రీసద్గురు సోమలింగశివాచార్య స్వామి, శ్రీగురు సిద్ధ మణికంఠ శివాచార్య స్వాముల నేతృత్వంలో ప్రతిష్ఠ కార్యక్రమంతో ఆధ్యాత్మికత వెల్లివిరిశాయి. ప్రతిష్ఠ మూర్తులకు అంగన్యాస, కరన్యాస, బీజాన్యాస, గర్తన్యాస, రత్నన్యాస, ధాతున్యాసాది పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 8.40 గంటలకు భక్తజన హర్షధ్వానాల మధ్య యంత్ర, విగ్రహ ప్రతిష్ఠలు జరిపారు. నేత్రోన్మీలనం, బలిహరణ, పూర్ణాహుతి, నూతన విగ్రహాలకు అలంకారం, శాంతి కల్యాణాది క్రతువులు నిర్వహించారు.



యంత్ర ప్రతిష్ఠలో శివాచార్య స్వాములు

సంక్షిప్త వార్తలు

◆ **సీఎం కేసీఆర్ ప్రకటన హర్షణీయం**

గజ్వేల్‌రూరల్: దూప దీప నైవేద్యాల పథకం కింద అర్చకులకు రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచడం హర్షణీయమని జిల్లా బ్రాహ్మణ సేవా వాహిని సంఘం అధ్యక్షుడు శేషం శ్రీనివాస్ ఆచార్యులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లోని బ్రాహ్మణ భవనాన్ని ప్రారంభించిన అనంతరం దూప దీప నైవేద్య పథకం కింద అర్చకులకు పెంచడం, మరిన్ని ఆలయాలకు ఈ పథకం వర్తింపచేస్తున్నామని సీఎం కేసీఆర్ ప్రకటించడం సంతోషకరమన్నారు.

◆ **ఘనంగా వీడ్కోలు**

ములుగు(గజ్వేల్): ములుగులోని తెలంగాణ రాష్ట్ర కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో పని చేసి బుధవారం ఉద్యోగ విరమణ చేసిన డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎ గీర్వాణీని వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ బి నీరజప్రభాకర్, యూనివర్సిటీ అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. రిజిస్ట్రార్ భగవాన్, డీన్ కిరణ్ కుమార్, పరీక్షల నియంత్రణాధికారి నటరాజన్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

◆ **ధాన్యం బస్తాలు ఎత్తిన ప్రజాప్రతినిధులు**

దుబ్బాక: దౌల్తాబాద్ మండల పరిధిలోని శౌరీసూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో బుధవారం ధాన్యం బస్తాలు లోడ్ నింపుకోవడానికి లారీ వచ్చింది. అక్కడ హమాలీల కొరత వల్ల సర్పంచ్ దార సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు స్టీవెన్ రెడ్డి ధాన్యం బస్తాలు మోసి రైతులకు సాయపడ్డారు. హమాలీలతో సమానంగా పనిచేశారు. బస్తాలను లారీలో ఎక్కించి లోడ్ చేశారు.

◆ **బొడ్రాయి ప్రతిష్ఠ**

చేర్యాల(సిద్దిపేట): వీరన్నపేట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠను బుధవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కొండపాక భిక్షపతి, ఎంపీటీసీ శివశంకర్, ఉపసర్పంచ్ వెంకటేశం, గ్రామపంచాయతీ పాలక వర్గం, దుర్గమ్మ పాల్గొన్నారు.

◆ **సివిల్‌రైట్స్ డే**

కోహెడరూరల్(హుస్నాబాద్): చెంచెల్‌చెర్వుపల్లి గ్రామంలో సర్పంచ్ బీంరెడ్డి సత్యవతి ఆధ్వర్యంలో సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కులమతలకు అతీతంగా ప్రతి ఒక్కరు సోదారభావంతో మెలగాలన్నారు. ఆర్ఐ హరీశ్, తూటి బాపురెడ్డి, వజ్జపల్లి శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **వినతి పత్రం అందజేత**

కొండపాక(గజ్వేల్): పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటును కేటాయిస్తూ జీతాలు ఇవ్వాలంటూ బుధవారం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్‌నర్సయ్య ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పంచాయతీ వర్కర్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శి ఆరుట్ల నర్సింలు, జాలిగామ ప్రభాకర్, పల్లె శ్రీనివాస నీరుటి కళవ్వ, దబ్బెట సుధాకర్, గొడుగు నారాయణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

◆ **బాలలకు స్వీయ రక్షణ అవసరం**

దుబ్బాక: బాలలకు విద్యతో పాటు స్వీయ రక్షణ అవసరమని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యుడు దేశబోయిన నర్సింహులు అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో ముగిసిన సమ్మర్ క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో ప్రాణాపాయ సమస్యలను ఎదర్కొనడానికి కరాటే ఎంతో దోహదం చేస్తుందన్నారు. కరాటే శిక్షకులు నరేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **గులాబీ జెండా ఎగురవేద్దాం**

తొగుట(దుబ్బాక): దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వెంకట్రావుపేటలో బీఆర్‌ఎస్ అనుబంధ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా ఎంగలి నరేందర్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా బెజ్జరమైన నవీన్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా రేపాక రాజును ఎన్నుకున్నారు. ఎంపీటీసీ నర్సింలు, మండల యూత్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, పీఏసీఎస్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు బాలేష్, రాములు, పర్శరాములు పాల్గొన్నారు.

◆ **ఆర్టీసీ కంట్రోలర్ ఉద్యోగ విరమణ**

హుస్నాబాద్: హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ ఎం. తిరుమల్ రావు ఉద్యోగ విరమణ బుధవారం ఆర్టీసీ డిపోలో నిర్వహించారు.గీ సందర్భంగా డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు తిరుమల్ రావు దంపతులను సన్మానించారు. అనంతరం డీఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తిరుమల్ రావు ఆర్టీసీకి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు.

◆ **గిర్మాపూర్ ఆలయానికి విరాళం**

వర్గల్(గజ్వేల్): గిర్మాపూర్ పోచమ్మ ఆలయ పునఃనిర్మాణానికి బుధవారం బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి రూ.15,116, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి రూ.16,000లు విరాళాలు అందజేశారు.